

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 07 నవంబర్ 2024 పేజీలు : 04


# భూ కబ్జాలపై ఉక్కుపాదం

- మాజీ ఎమ్మెల్యే కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జా
- ఉచిత ఇసుకకు అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబర్ 6 ప్రభాతవార్త

అధికారిన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ ముసుగులో భూ దందాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే క ందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని, పెద్ద ఎత్తున భూ కబ్జాలకు పాల్పడ్డారని భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలోని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వైసీపీ నేతలు భూ దందాలకు పాల్పడ్డారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సున్నపుగుట్ట తండాలోని బైపాస్ రోడ్డు పక్కనే 462, 470, 479 సర్వే నెంబర్లలో పేదల ముసుగులో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 70 పట్టాలల్లో 23 పట్టాలు లబ్ధిదారులకు అందజేశ్శారని మరో 67 పట్టాలు ఏ ప్రకారం లబ్ధిదారులను గుర్తించారో తెలపాలన్నారు. కదిరి మున్సిపాలిటీ సున్నపు గుట్ట తండా వాసులకు కాకుండా ఇతర ప్రాంతాలకు అమ్మేశారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారితోనే కేసులు పెట్టిస్తామన్నారు. రాజకీయ కక్షతో చేయలేదని అన్ని ఆలోచించి పూర్తిస్థాయిలో పరిశీలించి చెబుతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఉచిత విధానంలో ఎవరైనా అదనంగా డబ్బులు వసూలు చేస్తే ఎలాంటి వారైనా ఉపేక్షించే పరిస్థితి లేదని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉచితంగా పెద్దల బండి ట్రాక్టర్లలో సొంతానికి ఇసుక తెచ్చుకోవచ్చని డబ్బులు చెల్లించాల్సి న అవసరం లేదన్నారు. ఇసుక వ్యాపారస్తులకు హెచ్చరిస్తున్న మీలో మార్పు రాకుండా పోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

# మంత్రి వర్గ సమావేశంలో పెండింగ్ ఫీజులపై చర్చించి విడుదల చేయాలి

- విద్యా రంగ సమస్యలపై చర్చించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం





నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

.పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయా లని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపు విద్యార్థి సంఘం నాయకులు పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షు లు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఓతూరు పరమేష్,సిద్దులు మాట్లాడుతూ.. టిడిపి కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో ఉన్న సమ స్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు అవుతు న్నా పెండింగ్‌లో ఉన్న 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయలేద న్నారు. కావున వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. డిఆర్ఓ స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలపై ప్రభుత్వా నికి లేఖరాస్తానని తెలిపారు. కలెక్టర్, అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.టి.రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు శంశీ, తరిమె ల గిరి, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి పాలన వ్యవహారాలు ఇక గాడిలో పడతాయి : ఎమ్మెల్యే దగ్గుపాటి

- టిటిడి నూతన పాలక వర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- నూతన చైర్మన్ బిఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





టిటిడి పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపిల దృశ్యాలు

అనంతపురం అర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

గత ఐదేళ్లుగా గాడి తప్పిన టిటిడి పాలనా వ్యవహారాలు ఇక నుంచి చక్కబడుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తిరుమలలో జరిగిన 54వ టిటిడి పాలక మండలి ప్రమాణస్వీకారోత్స వంలో ఆయన పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం టిటిడి నూతన చైర్మన్ బి.ఆర్.నాయుడుని దగ్గుపాటి కలిశారు. హిందూపురం ఎంపి పార్థసారధితో కలిసి బిఆర్ నాయుడుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సి రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్.రాజు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో టిటిడి పాలన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాలు, తిరుమలకే చెడ్డ పేరు తీసుకొచ్చేలా మారాయన్నారు. ఐదేళ్ల తర్వాత మంచి సమర్థులైన నాయకుడి చేతిలోకి టీటీడీ పగ్గాలు వచ్చాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంకు మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టిటిడి చైర్మన్‌ని కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి తోపాటు హిందూపురం ఎంపి పార్థసారధి, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరితో కలిసి ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో స్వామివారిని ఎప్పుడూ దర్శించుకున్నా.. ఒక్క ప్రత్యేక అనుభూతిమిగిలిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు రాయల్ మురళీ, రామలింగారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, తెలుగుదేశం పార్టీ నాయకులు రాంప్రసాద్, దరూర్‌ఓబుల్‌నాయుడు తదితరులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంట స్వామివారిని దర్శించుకున్నారు.

# ఇసుకను ఉచితంగా తీసుకెళ్లండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 6, పభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక సరఫరాను పారదర్శకంగా, పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సవరించిన నూతన ఉచిత ఇసుక పాలసీ-2024 ద్వారా చార్జీలు తొలగించి ప్రజలపై ఇసుక భారాన్ని తొలగించడం జరిగిందని, స్థానిక అవసరాలకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా తీసుకువెళ్లవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఉచిత ఇసుక అమలుపై డి ఎల్ ఎస్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనుల శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక బుకింగ్‌ను నమోదు చేయడానికి జివిడబ్ల్యూఎస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేదా పంచాయతీ సెక్రెటరీ ఇసుక బుకింగ్ రిజిస్ట్రేషన్ కోసం స్థానిక సంస్థ అధీకృత అధికారికి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. ఇసుక బుకింగ్ నమోదు కోసం సంబంధిత మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ శాఖ, పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఒకరోజు ముందు ఇసుక బుకింగ్‌కు వివరాలను వినియోగదారులకు తెలియజేయాలన్నారు. ఇసుక నాణ్యత కోసం లేవనెత్తే ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌లను పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత, సమూహ పనుల కోసం వినియోగదారుల నుంచి ఇసుకను తీసుకోవచ్చునన్నారు యంత్రాల ద్వారా ఇసుక రవాణా అనుమతించబడదని, గ్రామీణ ప్రాంతాల్లో ఇసుక వెలికితీత కోసం ఆన్‌లైన్‌లో లేదా గ్రామ సచివాలయాల్లో వినియో గదారుల ద్వారా సమాచారం అందించలన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న స్థానిక సంస్థ ప్రాంతాలకు చెందని వినియోగదారులందరూ డిఎల్ ఎస్‌సి ద్వారా అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉన్న అధీకృత సరఫరా పాయింట్ల (రీచ్‌లు/డిసిల్టేషన్ పాయింట్లు మొదలైనవి) నుండి ఇసుకను రవాణా చేయాలని, ఇసుక రవాణాదారు ఇసుకను తన స్వంత కార్మికులను ఉపయోగించి నేరుగా రీచ్ నుండి లోడ్ చేయవచ్చు లేదా నిర్దిష్ట సరఫరా పాయింట్ కోసం డిఎల్ఎస్‌సి ఎంపిక చేసిన ఏజెన్సీ సహాయం తీసుకోవచ్చు. దీని కోసం మొత్తాన్ని చెల్లించాలి. ఇసుక రవాణా చేసే అన్ని వాహనాలు “ఉచిత ఇసుక రవాణా వాహనం“ బ్యానర్‌ను కలిగి ఉండాలి మరియు జిపిఎస్‌ని అమర్చాలని, లేదా మొబైలు లో జిపిఎస్ యాప్ ఆన్ చేసుకొని ఉండాలన్నారు. శాండ్ నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్‌ని నియామకం చేశామన్నారు. జిల్లాలో కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ మరియు హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల నుంచి టీంని ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. వివరాలు అందించేందుకు, సులభతరం చేయడం కోసం హెల్ప్ డెస్క్ పని చేస్తుందని, అందులో అన్ని రకాల సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు.

ప్రభుత్వ భవనాలు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్‌హెచ్‌ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుక డెలివరీ అడ్రస్ పై మానిటర్ చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్, బ్యానర్, జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసే ఏ వాహనంనైనా బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కరుణ సాగర్ రెడ్డి, జల వనరుల శాఖ అధికారి మల్లికార్జునయ్య, ధర్మవరం ఆర్డీవో మహేష్, పర్యావరణ అధికారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంలో మహిళలు ముందుండాలి

మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి వారి కళ్లపై స్వశక్తితో నిలబడాలి : జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ డా॥ వినోద్‌కుమార్



మహిళలు తయారు చేసిన వాటిని పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి వారి కాళ్లపై స్వశక్తితో నిలబడాలని, ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంతో వారు ముందుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని పంగల్‌రోడ్‌లో ఉన్న టీటీడీసీ కేంద్రంలో నిర్వహించిన ప్రశాంతి జిల్లా పరస్పర సహాయ సహకార సంఘాల ఫెడరేషన్ లిమిటెడ్ 20వ వార్షిక మహాసభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో మండల, జిల్లా సమైక్యలు ఏర్పాటు చేయడం, అందులో మహిళా సభ్యుల్ని సభ్యులుగా చేయడంలో అనంతపురం జిల్లా ముందుందని, ఇందుకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమయంలో మా అమ్మ గుర్తొచ్చిందని, మా అమ్మ మహిళలు ఎప్పుడూ చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, చదువుకుంటే గౌరవం వస్తుందని, ఆదాయం వస్తే వారి కాళ్లపై నిలబడతారని, సొంతంగా నిర్ణయం తీసుకునే శక్తి వస్తుందని చెబుతూ ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సంఘంలో రుణాలు తీసుకుని ప్రతి మహిళ ఎంతో సాధన చేసి సొంత కాళ్లపై నిలుచున్నారని, ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి సంఘముగా ఏర్పాటై రుణాలు తీసుకొని అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు రావాలంటే ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రశాంతి జిల్లా సమైక్య ఏర్పాటై 20 సంవత్సరాలు పూర్తయింది అంటే గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో నిబద్ధత, చిత్తశుద్ధితో పని చేసి ఈ స్థాయిలో నిలవడం ఎంతో గొప్ప విషయమం అని, ఇది ఇలాగే ముందుకెళ్లాలని, ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కావాల్సి న సహాయ సహకారాలు అధికారులు అందించాలని ఆదేశిస్తున్నామన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, వారి కాళ్లపై స్వశక్తితో నిలబడాలన్నారు. మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుందని, తద్వారా గ్రామం, దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందుకోవాలని, మహిళలు ప్రదానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలు ఇవ్వాలని, దీనం-2 ఉపాధి హామీ, ఇతర ప్రభుత్వ పథకాలపై సమావేశాలను జిల్లా మండల గ్రామ సమైక్యలతో నిర్వహించి వాటి పట్ల అందరికీ తెలపాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడంలో జిల్లా ముందుండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను ప్రశాంతి జిల్లా సమాఖ్య తరపున సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి బిఎస్ శ్రీదేవి, ప్రశాంతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు శేకుష్ బి.ఉపాధ్యక్షురాలు సుజాత, రెడ్ సంస్థ ప్రతినిధి భానుజా, కార్యదర్శి రాధ, అకౌంట్ ప్రమీళమ్మ, సభ్యులు సుహాసిని, లలిత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# కళ్ళముందరే శిథిలమవుతున్నా పట్టించుకోరా..?!

- -పెన్నహోబిళ క్షేత్రంలో కనీస మరమ్మతులకు నోచుకోని సత్రాలు
- -బూత్ బంగ్లాలను తలపిస్తున్న పదుల సంఖ్యలో సత్రాలు
- -పూర్వీకులు ముందు చూపుతో కట్టించినా కాపాడుకోలేని దుస్థితి
- -ఇలాగే వదిలేస్తే కూలిపోకతప్పదని వాపోతున్న శ్రీవారి భక్తులు





శిథిలావస్థలకు చేరుకొంటున్న సత్రాలు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో భక్తుల సౌకర్యార్థం దాతలు కట్టించిన సత్రాలు కళ్ళ ముందరే శిథిలమవుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. లక్ష్మినరసింహస్వామిను దర్శించుకోవడానికిగాను సుధూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మజిలీ చేయడానికిగాను ఎందరో దాతలు పది కాలాలపాటు నిలబడేలా ప్రధాన ఆలయానికి చుట్టూ దిగువ భాగన రాతితో పదుల సంఖ్యలో సత్రాలను నిరి ్మంచారు. క్షేత్రంలో గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాలు జరుగడానికి ముందు భక్తులు సత్రాల్లోనే సేదతీరి రాత్రిళ్ళు అక్కడే బస చేసేవారు. అయితే అడ్డూ అదుపులేకుండా భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోకుండా భక్తులు ఎక్కడ పడితే అక్కడ తమ వ్యక్తిగత గెస్ట్‌హౌస్‌లను నిర్మించుకోవడానికి స్థలాలు కేటాయించి అనుమతులిస్తూ పోవడంతో సత్రాల వినియోగం క్రమేపీ తగ్గుతూ వస్తోంది. రాత్రిళు ్ళ ఆలయంలో నిద్ర చేయడానికి వచ్చిన భక్తులకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గదులతోపాటు గెస్ట్‌హౌస్‌లను అద్దెకు ఇచ్చి బాడుగలు

మిగతా 4లో..

# ఓడినాం కానీ..తల వంచం..మీ అరాచకాలను అడ్డుకుంటాం

- మాజీ మంత్రి మాలగుండ్ల మా నాయకత్వానికి ఓకే చెప్పారు...నో గ్రూప్స్
- పవన్ ప్రశ్నలకు సమాధానాలు ఏవి.. మీలో మీకే కుమ్ములాటలు మొదలయ్యాయి
- గ్యాంగ్‌రేప్ బాధితులకు జగనన్న రూ.10 లక్షలు ఇచ్చారు..మీరేం చేశారో చెప్పండి
- రాష్ట్రంలో వైసిపినే బలమైన పార్టీ.... మాకు 40 శాతం.. మీ 3 పార్టీలకు కలిపి 60 శాతం
- గోరంట్లలో నూతన వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి ఉషశ్రీ వ్యాఖ్యలు



పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ

గోరంట్ల, నవంబర్ 6 ప్రభాతవార్త

గోరంట్ల మండల కేంద్రంలో బుధవారం మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉషశ్రీ చేతుల మీదుగా వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు పార్టీ నాయకులు గజమాలతో సన్మానిస్తూ ఘనస్వాగతం పలికారు. మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర ఆధ్వర్యంలో కార్యాలయం ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటోందని, సాక్ష్యాత్తు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణే కూటమి ప్రభుత్వంపై

మిగతా 4లో..

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించని పోలీసులు

**- పోలీసులు పోలీస్టేషన్‌కే పరిమితం - శూన్యంగా మారిన వాహనాల తనిఖీలు - మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న యువత - మూడు నెలల్లో బిసిసి రోడ్డులోనే ఇలాంటి ప్రమాదాలు కోకొల్లలు**

పామిడి, నవంబర్ 6 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులు దృష్టి సారించటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది వరకు పోలీసులు ఉదయం, సాయంత్రం సమ యాల్లో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు చేపడుతూ త్రిబుల్ రైడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల లైసెన్స్ ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తూ అపరాధరుసుము విధిస్తుండేవారు కానీ ఇటీవల కాలంలో ఆ దిశగా చర్యలు లేకపోవడం ఫలితంగా య ఉవత విచ్చల విడిగా మద్యం సేవించి ప్రధాన రహదారుల్లో అతివేగంగా త్రిబుల్‌రైడ్ వెళ్తూ అనే ప్రమాదాలకు కారణమవుతున్నారు. గత మూడు నెలల నుంచి యువత విచ్చలవిడిగా మద్యం సేవించి ప్రధానంగా బిసిసి రోడ్లు, ఇతరాత్ర రహదారుల్లో అతివే గంగా త్రిబుల్ రైడ్ వెళ్తూ చేసిన ప్రమాదాల కారణంగా ఆసుపత్రిలో పాలైన బాధజతులు కో కొల్లలు, పట్టణంలో కర్ణాటక మద్యం, నాటుసారా, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు, గంజాయి పాకెట్ల క్రయ విక్రయాలు విచ్చల విడిగా జరుగుతుండటం కారణంగా వాటికి బానిసైన యువత ద్విచక్ర వాహనాల్లో వేగంగా దూసుకెళ్తూ రోడ్డు దాటుతున్న వారిని ముందు ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్న వారిని డీ కొట్టడం కారణంగా అనేక మంది ఆసుపత్రులపాలై వేలకువేలు లూటీ చేసుకుంటున్న సంఘటనలు చర్చనీయాంశంగా మారటం కర్ణాటక మద్యం, నాటుసారా, ప్రభుత్వం నిషేదించిన గుట్కాలు, గంజాయి ప్యాకెట్ల క్రయ విక్రయాలు కొనసాగిస్తున్న వారెవరో పోలీసు సిబ్బందికి తెలిసినప్పటికీ వాటిని నివారించకపోగా మామూళ్లను దండుకుంటున్నట్లు సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతుండటం గమనార్హం. రోడ్డు ప్రమాదాల నివార ణపై ద్విచక్ర వాహనదారులు, ఇతరాత్ర వాహన దారులు ప్రజలకు అవగాహ న కల్పిస్తూనే ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఒకవైపు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ మరోవైపు అలాంటి ఆదేశాలు మాకేమాత్రం వర్తించవన్న విధంగా వ్యవహరిస్తున్న స్థానిక పోలీసులు పోలీస్‌స్టేషన్‌కే పరిమితమై తమ తమ వ్యాపకాల్లో మునిగి తేలుతుండటం కారణంగా పామిడి పట్టణం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నది పలువురి వాదన. ఇపప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ప్రమాద కూడళ్లలో వాహనాల తనిఖీలు చేపడుతూ త్రిబుల్ రైడ్ డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల లైసెన్స్ ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తూ అపరాధరుసుము విధించే కార్యక్రమాలను ముమ్మరం చేస్తూనే మద్యం మత్తులో ప్రమాదాలకు కారణమవుతున్న యువతపై చర్యలు తీసుకుంటూనే రోడ్డు ప్రమాదాల నివారణపై పటిష్టమైన విధానాన్ని అమలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# మహిళలపై దాడులు,అత్యాచారాలు చేస్తున్న వారిని శిక్షించాలి

**- ఎంపిపి సుబ్బర హేమలత**

ఆత్మకూరు నవంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దాడులు,అత్యాచారాలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఎంపిపి సుబ్బర హేమలత కోరారు.మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఎంపిపి హేమలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న పిల్లలపై,మహిళలపై దాడులు,అత్యా చారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఎద్దేవాచేశారు. అత్యా చారాలు చేసిన నిందితులను పోలీ సులు అదుపులోకి తీసుకొని ఇంత వరకు ఎలాంటి చర్యలు వారిపై తీసుకోలేదన్నారు. తిరుపతిలో మూడేళ్ల బాలికను అత్యాచారం చేసి చంపేశారని,అదే తిరుపతిలో మైనర్ బాలికపై ఇద్దురు యువకులు దాడి చేశారని, సత్యసాయి జిల్లాలో ఇటీవల కర్నాటక చెందిన ఓ కుటుంబంపై ఐదుమంది వ్యక్తులు అత్యాచారం చేసి,దాడిచేశారన్నారు.

రాప్తాడు నియోజ కవర్గంలో గల వరిమడుగు,భోగనేపల్లి గ్రామాల్లో గల వైసీపీ సానుభూతి పరులైనా మహిళలపై దాడులు చేశారని మండిపడారు.ఆత్మకూరు మండలంలో గల బి, యాలేరు గ్రామంలో రెండురోజుల క్రితం అర్థరాత్రి మద్యం సేవించి టిడిపి చెందిన కార్యకర్తలు వైసిపి సానుభూతి పరులైనా మహిళలపై అరాచాకంగా దాడి చేసి చెప్పులతో కొట్టి,నల్లపూసల దండ తెంపి మహిళలపై హీనంగా ప్రవరించారని మండిప డ్డారు.మహిళపై ఇన్ని అరాచ కాలు జరుగు తున్న నిందితులను శిక్షించడం విషయంలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందుతుంద న్నారు. నాణ్యమైన మద్యం అందిస్తామని చెప్పి గ్రామాల్లో వాడవాడికి ఒక బెల్ట్ షాపు నిర్వహించి మద్యం మత్తులో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, దాడులు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో దిశా చట్టాన్ని తీసు కొచ్చి ప్రత్యేకంగా దిశా పోలీసు స్టేషన్లు కూడా ఏర్పాటు చేశార న్నా రు.మహిళలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడే చట్టా న్ని కూటమి ప్రభుత ్వం దిశా చట్టాన్ని రద్దు చేశారని మండిప డ్డారు .ప్రభుత్వం దిశా చట్టాన్ని పున; రుద్దరించి మహిళలపై దాడులు చేసిన వారిని,చిన్నారుపై హ త్యాచారాలు చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశాం. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి నీలిమ,ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి హేమలత

# నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వండి

**- తాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన సిపిఎం ప్రతినిధి బృందం**

శింగనమల, నవంబర్ 6 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అన్ని చెరువులకు కుంటలకు నీళ్లు ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ని బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా కమిటీ సభ్యులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశే ఖర్‌రెడ్డి, బికెఎస్ మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, గార్లదిన్నె మండల కార్యదర్శి చెన్నారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, ఓబులేసు తదితరులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను పూర్తి చేయాలని హంద్రీనీవా కాలువ 10వేలక్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని జిల్లాలో కనీస వ్యవసాయం సాగు కావాలంటే 30 శాతం భూమికి సాగు నీటి వనరులు కల్పించాలన్నారు. జిల్లాలో కరువును పారద్రోలాలంటే నదీ జలాలను మళ్లించాలని, ఉన్న నీటి వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని సిఫార్సు చేశారు. జిల్లా విడిపోయిన తర్వాత ప్రస్తుతం అనంతపురం జిల్లాలో నికరంగా 14,85,000 ఎకరాలు సాగు భూమి ఉంది, ఇందులో స్తిరీకరి ంచబ డిన ఆయకట్టు 45,224 ఎకరాల మొత్తం సాగు భూమిలో కేవలం 3.04 శాతం భూమి మాత్రమే నీటి పా రుదల సౌకర్యం ఉంద న్నారు. ఈ స్థితి మెరుగు కాకుండా జిల్లా వ్యవసాయం బాగుపడదన్నారు. బిటి ప్రాజ ెక్టుకు జీడిపల్లి నుంచి మొదలు పెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభి ంచాలన్నారు. పిఎబిఆర్ కుడికా లువకు సాగునీరు ఇవ్వాలని, కుడికాలువ కింద 49 చెరువులు ఉన్నాయి, వీటి ద్వారా కూడేరు, గార్లదిన్నె, ఆత్మకూరు, రాప్తాడు, బుక్కరాయ సము ద్రం, అనంతపురం రూరల్ మండలాల్లోని అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని వారు తెలిపారు. జిల్లాలో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించే విధంగా మీరు చర్యలు తీసుకోవాలన్నారు.



బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం ప్రతినిధి బృందం

# శ్రీ చైతన్యలో మెగా రక్తదాన శిభిరం విజయవంతం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో కమ్మభవన్ పక్కన ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్‌లో బుధవారం నిర్వమించిన మెగా రక్తదాన శిభిరం విజయవంతమైందని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడు తూ.. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీ జన్మదినో త్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిభిరానికి జిల్లా నలుమూలల నుంచి విశేష స్పందన లభించింద న్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉద్యోగులతోపాటు మిత్రులు, శ్రేయోభిలాషులు 126 మంది రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశా న్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్నటువంటి శ్రీనిత వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదానానికి అవసరమైనటువంటి కిట్లు అందజేశ్వారని, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహకారంతో రక్తదాతలకు పండ్లు అందజేశా మన్నారు. దాతలకు ఏజీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశ్వారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి, సహక రించిన మీడియా మిత్రులకు, విద్యార్థి సంఘాల నాయకులకు అందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, డీన్‌లు, ఉపాధ్యాయులు, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీకి చెందిన డీన్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వారికి పండ్లను అందజేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి



ఝాన్సీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి

# నిరూపయోగం వాటితో టేబుల్ తయారీ

అనంతపురం సిటీ, నవంబర్ 6 ప్రభాతవార్త

జేఎన్‌టియుఏలో నిరూపయోగంగా ఉన్న వాటితో బెంచీలు, టేబుళ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమయ్యే రీతిలో తీర్చి దిద్దారు. జేఎన్‌టియుఏ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వర్క్‌షాప్‌లో నిరూపయోగంగా ఉన్న వాటిని విద్యార్థులు వారికి అనుకూలంగా తయారు చేసుకున్నారు.

ఇంజినీరింగ్ వర్క్‌షాపులో ఉన్న పరికరాలు, నైపుణ్యాన్ని ఉపయోగి ంచి తక్కువ ఖర్చుతో టేబుల్స్, బెంచీలను తయారు చేయడం వల్ల విద్యాంస్థలకు చదువుకునేందుకు ఉపయోగపడనున్నాయని హెచ్‌ఓడి కళ్యాణిరాధ, వర్క్‌షాప్ ఇన్‌చార్జ్‌లు డాక్టర్ ఓం ప్రకాష్‌లు పేర్కొన్నారు.



విద్యార్థులతో వర్క్‌షాప్ ఇన్‌చార్జ్ డా.ఓం ప్రకాష్

# పాస్టర్లలకు అండగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

**- 53వ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.**

అనంతపురం రూరల్,నవంబర్ 06 ప్రభాతవార్త:

అనంత జిల్లాలోని పాస్టర్లలకు,వారి కుటుంబ సభ్యులకుజిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉండి వారికి అన్నీ విధాలుగా సహాయ సహకరాలు అందిస్తున్నమని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పేర్కొన్నారు. బుధవారం రాచానపల్లి పంచాయితీలోని యేసుకృఫా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ 53వ సర్వసభ్య సమావేశంను జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ బెంగళూరు ప్రాఫెటస్ ఎస్తేర్ హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవునికి ఎలాగ సేవ చేయలో మనము తెలుసుకోవాలన్నారు.

కొందరు దేవుని పిలుపుతోను మరికొందరు దేవుని పిలు పులేకున్నా సేవచేయడంజరుగుతుందన్నారు. అనంతరం బెంజి మెన్ చేతులు మీదుగా పాస్టర్ శాంతవర్ధన్ వైద్య ఖర్చులకు రూ.30 వేలు, అలాగే పాస్టర్ చార్లెస్ నాయక్ కుమారుని వై ద్య ఖర్చులకు రూ.5600, పాస్టర్ దేవదానం వైద్య ఖర్చు లకు రూ.3వేలు 21 మంది పా స్టర్లుకు ఒక్కొక్కరికి వేయి చొ ప్పున ఆర్థిక సహాయం ను అ ందజేశారు. అసోసియేషన్ తరు పున అతిధులకు మూమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ నవీన్ కుమార్, పి.మార్కు, మనష్షే, జీఆర్. ఆనంద్, జీవన్‌బాబు ,రూఫస్ కుమార్, శాంతవర్ధన్, జహంగీర్ జాషువా,నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు జే.ఆనం ద్‌రెడ్డి, అధిక సంఖ్యలో దైవసే వకులు పాల్గొన్నారు.



పాస్టర్లకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చెక్కును అందజేస్తున్న దృశ్యం.

## ట్రైనింగ్‌లో టీచర్ మృతి చెందడం బాధాకరం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

వెస్ట్ గోదావరి జిల్లా ఆగిరిపల్లి టీచ్ టూల్ శిక్షణ తరగతుల్లో ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ మరణించడం చాలా బాధ్యాకర సంఘటన అని, ఈ సంఘటన పట్ల ఏపిటిఎఫ్ అనంతపురంజిల్లా శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ట్రైనింగ్‌సెంటర్‌లోని అసౌకర్యాల వల్లనే ఈ సంఘ ట జరిగిందని ఎపిటిఎఫ్ భావిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ మోడ్‌లో జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల శిక్షణా తరగతులు, ఎఫ్‌ఎల్‌ఎన్ ట్రైనింగ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. మండల లేదా జిల్లా కేంద్రాల్లో కేవలం ఆన్‌లైన్ మోడ్‌లో లేదా నాన్ రెసిడెన్షియల్ మోడ్ లోనే శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎఎన్ఎం వైద్య సేవలు చేసే వారికి అదనపు పనులు తగునా..

**- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి - వైద్య సేవలు చేసే వారిపై అదనపు బాధ్యతలు వెనక్కు తీసుకోవాలి - ఎఐటియుసి నేతలు**

అనంతపురం, నవంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఏఎన్ఎం ఎఐటియుసి ఆ ధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్‌లో ఏఎన్ఎం సమస్యలపైన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే.రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రజలకు ప్రధానమైన వైద్య సేవలు అంది ంచుటకై పని చేస్తున్న, సబ్ సెంటర్-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఎస్‌సి- ఎఎన్ఎం)ల్లో పని చేసే ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫ్స్, ఈ సందర్భంగా కొన్ని సమస్యలను ప్రధానుల దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఈ సమస్యలు మా ముఖ్యమైన వైద్య సేవలు అమలును తీవ్ర ప్రభావం చేస్తున్నాయి. ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వం అక్టోబర్ 30న విడుదలచేసిన జిఓ నెంబర్ 124 లో మా విధులు, బాధ్యతలను స్పష్టం గా పేర్కొందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, నగర కార్యదర్శి వికె.కృష్ణుడు, జిల్లా ఆఫీస్ బేరర్ రాజు, నగర అధ్యక్షులు జి.చిరంజీవి, ఎఎన్ ఎంలు, రజిని, విజయ భార తి, రమాదేవి, శకుంతల సైరా భాను తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# శింగనమల పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత



పోలీస్‌స్టేషన్ వద్ద గుమిగూడిన రెండు గ్రామాల ప్రజలు

శింగనమల, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామం సమీపంలోని తోటల వద్ద మంగళ వారం రాత్రి అనుమా నాస్పదంగా తిరుగుతున్న గోపరా జు పల్లి గ్రామానికి చెందిన ఆరు గురు వ్యక్తులను నిదనవాడ గ్రామానికి చెందిన రైతులు పట్టుకుని ఈ సమయంలో ఏం చేస్తు న్నారు అని వారి మాటలు నమ్మ సక్యంగా లేకపో వడంతోవారిని పోలీసులకు అప్పగిం చారు. ఉదయం రెండు గ్రామాల ప్రజలు పోలీస్‌స్టేష న్‌కు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వెంటనే ఎస్ఐ శరత్ చంద్ర ఇరువ ర్గాలతో మాట్లాడి శాంతింప జేశారు. సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కరువు అరికట్టడం కోసం ప్రజలందరికి ఉపాధీ కల్పిస్తాం. సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య, కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,నవంబర్ 06 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయితీలో కరువు అరికట్టడం కోసం గ్రామ ప్రజలందరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పి స్తామని సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య, కార్యదర్శి యు.హిదయతుల్లా పేర్కొన్నారు. కక్కలపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం కార్యదర్శి యు.హిదయతుల్లా సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనంత రూరల్ మండ లంను తీవ్రమైన కరువు మండలంగా ప్రకటించినందున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్త పనులు ఎంపిక చేయటం కోసం గ్రామ పంచాయితీలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ఈ గ్రామ సభలోఎంపిక చేసిన ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామంలో కరువు నివారణ చర్యలు తీసుకుని ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించి ఇతర జిల్లాలకు,రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా నివారణ చర్యలు చేపట్టడడం జరుగుతుందన్నారు. అనంతరం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ బాలన్న ఉపాధి హామీ పథకం ద్వారా చేయు పనులను చదివి గ్రామ ప్రజలకు వినిప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెన్నోబిలేసు,ఉప సర్పంచ్ బండి రమేష్,సచివాలయ ఉద్యోగులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆత్మకూరు, నవంబర్ 5 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వి ద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చా లని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌నాయక్ పేర్కొన్నారు. ఆత్మకూరులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణంలో హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ విద్యార్థులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేశాలన్నారు.2018 సంవత్సరంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగేదని, 2019లో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకాన్ని తొలగించడం జరిగిందన్నారు. దీనిపై ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యథావిధిగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం జరిగిం దన్నారు.ఇచ్చిన హామీ ఇంత వరుకు అమలు చేయలే దన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యాకు సంబంధించిన విద్యాదీవన, వసతిదీవన నిధులు 3400 కోట్లు రూపాయలు విడదల చేయా లని డిగ్రీ కళాశాల్లో మేజర్,మైనర్ హానర్స్ విధానాన్ని రద్దు చేయా లని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, చంద్రశేఖర్ గౌడ్,భాన్కర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, సత్యనా రాయణ, రామాంజినేయులు, అంజినేయులు విద్యార్థులు



విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసిన మోహన్‌నాయక్

## రైతు ఉత్పత్తి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోండి వ్యవసాయశాఖ ఏడిఏ రవి

బుక్కరాయసముద్రం నవంబర్ 6 ప్రభాతవార్త

రైతు సోదరులు అందరు కలసి రైతు ఉత్పత్తి దారుల సం ఘాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ ఏడిఏ రవి అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిది లోని రేకులకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ గ్రామాల్లో రైతుసోదరులందరు కలసి గ్రూపుగా ఏర్పడి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటుచేసుకొని రిజిస్ట్రే షన్ చేసుకున్న తరువాత తాము పండించిన పంటలను తమ సంఘాల యొక్క బ్రాండ్ పేరు మీద అమ్మకా లను జరపుకోవాలని కోరారు. ౖతులు దళారీ దారుల బారిన పడకుండా నాణ్యమైన ఉత్పత్తులను ఎక్కువ పురుగుమందులు వాడకుండా ఎక్కువ ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్దంగా పండించిన ఆదాయం గడించ వలెన న్నారు.ఈ కార్యక్రమంద్వారా రైతు సోదరులు అదికారులు విదించే స్కీంలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ అదికారి ఓబుల రెడ్డి, మండల వ్యవసా యాదికారి శ్యామ్ సుంద ర్‌రెడ్డి,వ్యవసాయ సహాయకురాలు జ్యోష్ణ,ప్రకృతి వ్యవసాయ సహాయకులు రాజేశ్వరి ఉమాశంకర్,గ్రామరైతులు తదితిరులు పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ ఏడిఏ రవి

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి లో బాలికల అత్యంత ప్రతిభ కనబర్చి రన్నర్స్‌కు రావడం జరిగి ంది. ఈ నెల 17 హర్యానాలో జరిగే జాతీయ స్థాయి జట్టుకు బాలికలు 4 సంధ్య, యామిని, మిరాంబి, సాయిభవ్య, బాలుర ఒకరులో ఎంపికయ్యారని మేనేజ ర్ నాగరాజు శ్రీనివాసులు రాకేష్ ప్రతాప్ తెలిపారు. వీరిని స్కూల్కేం సెక్రెటరీ అనంతప ురంజిల్లా సుగుణ సత్య జిల్లా స్కూల్ గ్రామ సెక్రెటరీ మెరార్జీ యాదవ్ అభినందించడం జరిగింది.

# సోషల్ వెల్ఫేర్ డిడిగా ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

**- జీవోను జారీ చేసిన ప్రభుత్వం**



ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్‌గా ప్రతాప్ సూర్య నారాయణ రెడ్డిని నియమిస్తూ ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కన్నబాబు బుధవారం జీఓ నెంబర్ 222ను విడుదల చేశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న జెడి మధుసూధన్‌రావును దాదాపు మూడున్నర నెలలక్రితం రాష్ట్ర కార్యాలయానికి బదిలీ చేయడం జరిగింది. డిడి బాధ్యతలను బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారికి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ డిడి కూడా పని ఒత్తిడి వలన, సిబ్బంది కూడా సరిగ్గా సహకరించకపోవడంతో తనకు సోషల్ వెల్ఫేర్ డిడి బాధ్యతలు తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను కోరా రు. జిల్లా కలెక్టర్ కూడా రెగ్యులర్ డిడినినియమించాలని ఆ శాఖ డైరెక్టర్‌కు లెటర్‌రాయడం జరిగింది. అయితే అందుకు డైరెక్టర్ నుంచిస్పందన రాలేదని తెలిపింది. తర్వాత డిడి బాధ్యతలు డివిఈఓ ఇంకా పని చేస్తున్న వెంకట రమణ నాయక్‌కు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆర్ఐఓ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు.

అయితే ఆయన కూడా డిడా బాధ్యతలు స్వీకరించడానికి ముందుకు రాలేదు. దీంతో మరోసారి డిడి కుష్బూ కొఠారి తనకు సోషల్ వెల్ఫేర్ డిడి బాధ్యతలు తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అందుకు కలెక్టర్ స్పందించి రెగ్యులర్ డిడిని నియమిం చాలని రెండోసారి ఆ శాఖ డైరెక్టర్‌కు లెటర్ రాయడం జరిగింది. జిల్లా కలెక్టర్ రెండుసార్లు లెటర్‌రాసిన తర్వాత కొన్ని రోజులకు రెగ్యులర్ డిడిగా కర్నూ లులో కూడా విసిగా పనిచేస్తూ గత నెలలో డైరెక్టరే ట్‌లో రిపోర్ట్ చేసుకొని పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ప్రతాప్ సూర్యనా రాయణరెడ్డిను అనంతపురం డిడిగా నియమిస్తూ ప్రభుత్వము జీవోను జారీ చేసింది. నూతన డిడి అతి త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

## శింగనమలలో టిడిపి సభ్యత్వ నమోదు

శింగనమల, నవంబర్ 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ నేతలు బుధవారం ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, మైనార్టీ నాయకులు నన్నేష్, ఆదిరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్‌నారా యణ, జడేజా, నారాయణస్వామి, అక్కులప్ప, ముంతా వెంకటేష్, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**బహిరంగ ప్రకటన**

శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలం హేమావతి గ్రామం శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయం నందు 15-12-2024న లక్ష దీపోత్సవం సందర్భంగా ఈ క్రింద తెలిపిన పనులకు కొటేషన్స్ కోరడమైనది. అచ్చుపనులు, లైటింగ్ డెకరేషన్, క్యూలైన్ ఏర్పాట్లు, నీటి సరఫరా, దీపాంతులు, ఒత్తులు, ప్రసాద సరుకులు సరఫరా చేయుట, వస్త్ర ములు, సప్లయర్, ఆలయ ప్రాంగణము, ఆలయ పరిసరాలు శుభ్రం చేయుట.

పైన తెలిపిన పనులకు ఆసక్తి గలవారు 5 రోజుల లోపల దేవస్థానం కార్యాలయం నందు కొటేషన్లు సమర్పించవలెను. వివరములకు దేవస్థానము కార్యాలయం నందు సంప్రదించవలెను.

ఇట్లు బి.నరసింహరాజు, దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి

